స్టేషన్‌ఘన్‌పూర్ : లబ్ధిదారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నాలుగు నెలల్లో రూ.10కోట్ల ఆర్థికసాయం

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్/జఫర్‌గఢ్/చిల్పూరు, అక్టోబర్ 4 : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో నియోజకవర్గ ప్రజలకు సుమారు రూ.10కోట్ల సీఎంఆర్‌ఎఫ్, కల్యాణ లక్ష్మి, ఎల్‌వోసీ ద్వారా ఆర్థిక సాయం అందించినట్లు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో 121 మంది లబ్ధిదారులకు రూ.36లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్, ఎల్‌వోసీ, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి నియోజకవర్గ ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. దసరా నాటికి హెల్త్‌కార్డు, రేషన్ కార్డు, నూతన పెన్షన్లు, ఇందరమ్మ ఇండ్లకు సంబంధించిన జీవో విడుదలవుతుందన్నారు. నియోజకవర్గానికి 5వేల ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నట్లు సీఎం తెలిపారని అన్నారు. పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రత్యేకాధికారి, ఇద్దరు మహిళా సంఘం ప్రతినిధులు, మరో ముగ్గురితో గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు వేసి, అర్హులను ఎంపిక చేస్తామన్నారు. ఎలాంటి లాభాపేక్ష, అవినీతి లేకుండా పథకాలు అమలు చేస్తామన్నారు. దేశంలో ఏనాడు, రైతులకు రుణ మాఫీ చేయడం చేతకాని బీజేపీ తెలంగాణ ప్రభుత్వానికి సహకరించక పోగా ధర్నాలు, అందోళనలు చేయడం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి, గడ్డమీది సురేశ్, జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, ఇల్లందుల శ్రీనివాస్, రజాక్, గుర్రం రాజు, వెంకటేశ్వర్ రెడ్డి, కడారి శంకర్, శ్రీరాములు, నీల గట్టయ్య, జేడి రమేశ్, అంబటి కిషన్ రాజు, సింగపురం వెంకటయ్య, కొలిపాక సతీశ్, మంచాల ఐలయ్య, నూకల ఎల్లయ్య పాల్గొన్నారు. కాగా, జఫర్‌గఢ్ మండలం తమ్మడపల్లి(జి)కి చెందిన గుండా రాజేశ్‌కు రూ.60వేలు, తిడుగు గ్రామానికి చెందిన తీగల కుమార్‌కు రూ.60వేలు, కత్తుల బాషా కు రూ.8 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్, మంచాల ఎల్లయ్య, నూకల ఐలయ్య, ఎడ్ల వెంకటస్వామి, కనుకయ్య, ఇల్లందుల శ్రీనివాస్, హరి ప్రసాద్, శ్రీరాముల నవీన్ పాల్గొన్నారు. అలాగే, చిల్పూరు మండలంలోని శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన బస్వరాజుల ఐలయ్యకు సీఎంఆర్‌ఎఫ్ కింద రూ.18వేలను అందజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, నాయకులు రంగు రమేశ్, ఎదునూరి రవీందర్, భూక్యా స్వామినాయక్, ఇల్లందుల విజయ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

జఫర్‌గఢ్, అక్టోబర్ 4 : మండలంలోని తమ్మడపల్లి(జి)కి చెందిన ఎల్మ కంటి సోమయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.3,500 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు మారపల్లి కుమార్, నాయకులు వేల్పుల యాదగిరి, ఎండీ ఖాసీం, మారెపల్లి కరుణాకర్, కుక్కల సారయ్య, మహేందర్, కొంతం నాగేశ్, ఎండీ యాకూబ్, గాదె కుమార్, భాస్కర్, గిరగాని కుమార్, రామచంద్రు, ఎండీ బషీర్, నరేశ్, గ్రామస్తులు రవి, బక్కయ్య, సుమన్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తుది దశకు చేరుకున్న సర్వే

జనగామ రూరల్, అక్టోబర్ 4 : జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డుల సర్వే ప్రక్రియను అధికారులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, సర్వే తుది దశకు చేరుకుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పెద్దతండ(వై) గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి 7వరకు జరిగే ఈ సర్వేలో క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి, కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించాలన్నారు. సర్వే కోసం నోడల్ అధికారులు, సమన్వయ అధికారులు, వివిధ శాఖల అధికారులతో బృందాలను నియమించామన్నారు. పెద్దతండా(వై)లో 138 కుటుంబాలను సర్వే చేస్తుండడంతో దాదాపు పూర్తి కావొచ్చిందన్నారు. మిగతా నియోజకవర్గాల పరిధిలో కూడా సర్వే తుది దశకు చేరుకుందన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జడ్పీ సీఈవో సరిత, ఎంపీడీవో ఉప్పుగల్లు సంపత్ కుమార్ పాల్గొన్నారు.

గీత కార్మికులకు సేఫ్టీ మోకులపై శిక్షణ

జఫర్‌గఢ్, అక్టోబర్ 4 : మండలంలోని తిమ్మంపేటలో గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం(సేఫ్టీ మోకుల)పై శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గ్రామంలోని తాటి వనంలో జరిగిన కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సుమారు 172 మంది గీత కార్మికులు హాజరయ్యారు. జిల్లా కోఆర్డినేటర్ వెంకట మల్లయ్యతో పాటు ట్రైనర్లు గూడ రవీందర్, వడ్లకొండ వెంకటేశ్, మొలుగూరి సంతోష్, పోతుల అంజయ్య, బాల్నే కార్తీక్ పాల్గొని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండలాధ్యక్షుడు గడ్డం రాజు, మల్లం రాజమౌళి, యాదగిరి, యాకయ్య, సతీశ్, దర్గయ్య, మహేందర్, రాజు, సుభాష్, సురేశ్, ప్రవీన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ (NAMASTHE TELANGANA CLASSIFIEDS)

CHANGE OF NAME
I, VADEKARI MADHUKAR S/O BALAIAH (Old Name) R/o Mallakapet, Mdl:Parkal, Hanamkonda Dist. TS., have changed my name as VADIKARI MADHUKAR S/o BALAIAH (New Name). For all my future purposes.

అమ్మబడును.
★హనుమకొండ చౌరస్తా మహేంద్ర క్లాత్ షోరూం ప్రక్కన గల్లీలో SSN Reddy కాంప్లెక్స్ నందు 1st ఫ్లోర్‌లో 3 కమర్షియల్ షట్టర్స్ అమ్మకానికి కలవు. సంప్ర|| సెల్: 8686778662.
NTW-00000

DASARA OFFER
★Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516.
NT-333073

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నిత్య శ్రామికులు పారిశుధ్య కార్మికులు

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

కలెక్టరేట్‌లో పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

జనగామ చౌరస్తా, అక్టోబర్ 4 : పారిశుధ్య కార్మికులు నిత్య శ్రామికులని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో 'స్వచ్ఛతా హీ సేవా' 2024 పక్షోత్సవాల ముగింపు కార్యక్రమం జిల్లా పంచాయతీశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ రిజ్వాన్ బాషా, విశిష్ట అతిథిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ హాజరై మాట్లాడారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం ద్వారా జిల్లా ప్రజలు, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న 1200 మంది పారిశుధ్య కార్మికులు, వాటర్‌మెన్స్‌తో పాటు పంచాయతీ కార్యదర్శులకు కొత్తగా ఇన్సూరెన్స్ పాలసీలు చేయించినట్లు తెలిపారు. మల్టీ పర్పస్ వర్కర్లకు కూడా బీమా కల్పించడంలో రాష్ట్ర స్థాయిలో జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా జిల్లాలో 9201 కార్యక్రమాలు నిర్వహించి, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం పొందినట్లు తెలిపారు. అలాగే, ఉపాధిహామీ పథకం అమలులో కూడా రాష్ట్ర స్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఇదే స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులు మరింత మెరుగైనట్లు తెలిపారు. ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా పారిశుధ్య కార్మికులు విశిష్ట సేవలందించారన్నారు. పారిశుధ్య కార్మికుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పాఠశాలల్లో విద్యార్థులకు పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమాలతో పాటు వక్తృత్వ, వ్యాస రచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. స్త్రీనిధి రుణాల రికవరీకి సంబంధించి రూ.3 కోట్లు వసూలు చేశారని, మిగతా రూ.13 కోట్ల రికవరీ కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. స్త్రీ నిధి రుణాల రికవరీలో రాష్ట్రంలో జిల్లా పదో స్థానంలో ఉందన్నారు. అనంతరం 60 మంది పారిశుధ్య కార్మికులు, మండల స్థాయి అధికారులు, సిబ్బందిని ప్రశంసా పత్రాలతో పాటు శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే, ఇటీవల నిర్వహించిన వేస్ట్ టూ వెల్త్ ఎగ్జిబిషన్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన కేజీబీవీ నర్మెట, జడ్పీహెచ్‌ఎస్ దేవరుప్పుల, కేజీబీవీ బచ్చన్నపేట విద్యార్థులను కూడా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి నాగపూరి స్వరూప, జడ్పీ సీఈవో సరిత, డీఆర్డీవో వసంత, డీఎంహెచ్‌వో డాక్టర్ రవీందర్, మిషన్ భగీరథ కోఆర్డినేటర్ కరుణాకర్, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, మల్టీ పర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

కాల్వలో పడి నాలుగు బర్రెలు మృతి

రఘునాథపల్లి, అక్టోబర్ 4 : మండలంలోని అశ్వరావుపల్లి రిజర్వాయర్ కాల్వలో పడి నాలుగు పాడి గేదెలు మృతిచెందాయి. మండలంలోని జాఫర్‌గూడెం గ్రామానికి చెందిన కావటి మహేందర్ తన బర్రెలను తోలుకుని శుక్రవారం కెనాల్ సమీపంలోకి వెళ్లాడు. ఈ క్రమంలో నాలుగు గేదెలు కాల్వలోకి దిగగా నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో అందులో కొట్టుకుపోయి, మృతి చెందాయి. వాటి విలువ రూ.2.5 లక్షలు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

కొడకండ్ల, అక్టోబర్ 4 : మండల కేంద్రంలో ఇసుక ట్రాక్టర్‌ను శుక్రవారం ఉదయం పోలీసులు సీజ్ చేశారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం అనంతారం వాగు నుంచి బేతి రమేశ్‌కు చెందిన ట్రాక్టర్‌లో మండలంలోకి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్‌ను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు.

8న జాబ్ మేళా

జనగామ చౌరస్తా, అక్టోబర్ 4 : నిరుద్యోగ యువతకు ప్రైవేట్ సెక్టార్‌లో ఉద్యోగాలు కల్పించడానికి ఈ నెల 8న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం మల్లయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని ఎస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంకులో సేల్స్ ఆఫీసర్ 60 ఉద్యోగాలు భర్తీ చేయడానికి జిల్లాలో ఏదైనా డిగ్రీ పూర్తి చేసి, 18 నుంచి 30 ఏళ్ల ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు జిరాక్స్ సెట్లతో ఇంటర్వ్యూకు నేరుగా హాజరుకావాలని సూచించారు. వివరాలకు 7995430401 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

సొసైటీ భూమిని కాపాడాలి

చిల్పూరు, అక్టోబర్ 4 : మండలంలోని శ్రీపతి పల్లి గ్రామానికి చెందిన కోఆపరేట్ సొసైటీకి సంబంధించిన భూమిని కాపాడాలని బీఆర్‌ఎస్ నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రంగు హరీశ్ అన్నారు. సొసైటీకి సుమారు 30 గుంటల భూమి ఉండగా శుక్రవారం కేవలం 20 గుంటల భూమి వరకే ప్రహరీ పనులను ప్రారంభించారని పేర్కొన్నారు. మొత్తం 30 గుంటల భూమికి ప్రహరీ నిర్మిస్తేనే పనులను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట జోగులు, ఎస్‌కే పాషా, బొల్లు భిక్షపతి, పిట్టల సురేశ్, వంగ శివ ఉన్నారు.

ప్రభుత్వ భూమిని రక్షించాలి

బచ్చన్నపేట, అక్టోబర్ 4 : మండలంలోని సాల్వాపూర్ గ్రామ పరిధిలో ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేస్తున్నారని గ్రామస్తులు శుక్రవారం స్థానిక తహసీల్దార్ మహిపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సర్వే నంబర్ 147/1లో ఉన్న 29–30 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి, పలువురు రైతులను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్, రెవెన్యూ అధికారులు పూర్తి విచారణ జరిపి ప్రభుత్వ భూమిని రక్షించాలని రైతులు శ్రీధర్‌గౌడ్, వెంకట్, అయిలయ్య, సురేశ్, నర్సింహులు, బాల్ నర్సయ్య కోరారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

తరిగొప్పుల, అక్టోబర్ 4: కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ ఉద్యమ కారుడు కటకుంట్ల వెంకటయ్య అనారోగ్యంతో మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు అంకం రాజారాం, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు జొన్నగొని సుదర్శన్ గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, చెన్నూరి సంజీవ, దామెర ప్రభుదాస్, బీఆర్‌ఎస్ అధికార ప్రతినిధి చిలివేరు లింగం, భూస యాదగిరి, తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి, భుక్యా జూంలాల్ నాయక్, సిద్దిని మహిపాల్, నేతుల సత్తయ్య, అంకం శ్రీనివాస్, పాండ్యాల రాజు, గజ్వేల్లి జప్పులు, దేవయ్య పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

సగం మంది రైతులకు రుణమాఫీ కాలేదు

దేవరుప్పుల, అక్టోబర్ 4 : మండలంలో మూడు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకున్న సగం మంది రైతులకు రుణమాఫీ కాలేదని బీఆర్‌ఎస్ నాయకుడు పల్లా సుందర్‌రాంరెడ్డి అన్నారు. తొర్రూరు శుక్రవారం జరిగిన ధర్నాలో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఆయన వివరాలు వెల్లడించారు. దేవరుప్పులలో యూనియన్ బ్యాంకు, పీఏసీఎస్, సింగరాజుపల్లిలో ఏపీజీవీబీ ద్వారా రైతులు రుణాలు పొందగా, రెండు బ్యాంకుల్లో 45 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించిందన్నారు. ఇక సొసైటీ పరిధిలో కేవలం 20 నుంచి 25 శాతం మందికే రుణమాఫీ జరిగినట్లు చెప్పారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పిన రూ.2లక్షల వరకు రుణమాఫీ బూటకమేనని రైతులు తెలుసుకున్నారన్నారు. ఇక కుటుంబంలో రూ.రెండు లక్షల పైన రుణాలు తీసుకున్న రైతులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, వారిలో ఏ ఒక్కరికీ రుణమాఫీ కాలేదన్నారు. ఇక రేషన్‌కార్డులు లేని వారిని సెల్ఫీల పేర తిప్పుతూ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. రెండు నెలలుగా రుణమాఫీ కోసం రైతులు తమ పనులు వదిలి బ్యాంకుల చుట్టూ, రైతు వేదికల చుట్టూ తిరుగుతున్నారని సుందరరాంరెడ్డి వివరించారు.

మాజీ మంత్రి హరీశ్‌రావుకు రుణమాఫీ వివరాలు అందిస్తున్న పల్లా సుందరరాంరెడ్డి

గాయత్రీ దేవి అవతారంలో దుర్గామాత

స్టేషన్ ఘన్‌పూర్/బచ్చన్నపేట, అక్టోబర్4 : దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు కొనసాగుతున్నాయి. రెండో రోజూ శుక్రవారం అమ్మవారు భక్తులకు గాయత్రి దేవీ అవతారంలో దర్శనమిచ్చారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని బస్టాండ్ సమీపంలో శ్రీమాత దేవీ శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు వేయి మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు గడ్డం కృష్ణమూర్తి, గన్ను కార్తీక్, గడ్డం విష్ణు, శంకర్, బంగ్లా శ్రీనివాస్, వేళ్ల సురేందర్, గన్ను ఉమాశంకర్, పీ రంజిత్, పులి వినయ్, వనం దిలీప్, ఏదునూరి సతీశ్ పాల్గొన్నారు. అలాగే, బచ్చన్నపేట మండలంలోని ఆలీంపూర్, కొన్నె, పోచన్నపేట, మన్‌సాన్‌పల్లి, కట్కూర్, కేశిరెడ్డిపల్లి, చిన్నరామన్‌చర్ల తదితర గ్రామాల్లో అమ్మవార్లను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. కార్యక్రమంలో రాక్‌స్టార్ యూత్ సభ్యులు గంగరబోయిన నర్సింహులు, కర్ణాకర్, దినేశ్, రమేశ్, పరమేశ్వర్, కమలాకర్, అనిల్, వేముల లక్ష్మణ్, రాజు, మురళి, కనకరాజ్, అఖిల్, వేణుకుమార్, రామకృష్ణారెడ్డి, బాలరాజు, శేఖర్, సిద్ధులు, శ్రీకాంత్, స్వామి, గణేశ్, భక్తులు సింగారపు ఉజ్వల్ సిద్ధార్థ్, భార్గవ్, బిన్నూ పాల్గొన్నారు.

బచ్చన్నపేట : గాయత్రీదేవి అలంకరణ అమ్మవారు

గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు బంద్

ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పాలకుర్తి, అక్టోబర్ 4 : నియోజకవర్గంలోని పలు మండలాల్లో మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా కాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మహిళలు తాగు నీటి కోసం సమీపంలోని బోరు బావులను ఆశ్రయించాల్సి వస్తోంది. గుక్కెడు నీటి కోసం అనేక వ్యయప్రయాసాలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. పండుగ సీజన్‌లో నీటి సరఫరా లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు వాపోతున్నారు. కాగా, దేవుడి గుట్ట జీఎల్‌బీఆర్ వద్ద మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ 700 ఎంఎం బీడబ్ల్యూఎస్‌సీలో లీకేజీ కారణంగా నాలుగు మండలాలకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని సంబంధిత అధికారులు తెలిపారు. పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, పెద్దవంగర మండలంలో నీటి సరఫరా జరుగడం లేదని, ఆయా గ్రామ పంచాయతీలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఉన్నతాధికారులు కోరినట్లు సమాచారం.

తొర్రూరు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

పాలకుర్తి రూరల్ : సభకు తరలిన పార్టీ శ్రేణులు

పాలకుర్తి రూరల్/రఘునాథపల్లి/ దేవరుప్పుల/ కొడకండ్ల, అక్టోబర్ 4 : మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం తొర్రూరులో చేపట్టిన రైతు రుణమాఫీ నిరసన దీక్షకు పాలకుర్తి మండలం నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. తాజా మాజీ ఎంపీపీ నల్లానాగిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎఫ్‌ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల ఆశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ప్రతి గ్రామం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లారు. కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్, ఎండీ మదార్, కడుదుల కర్ణాకర్‌రెడ్డి, మాచర్ల ఎల్లయ్య, పుస్కూరి కళింగరావు, కారుపోతుల వేణు, పబ్బతిరెడ్డి వెంకట్‌రెడ్డి, గుగ్గిళ్ల యాకయ్య, సంపత్ శ్రీపాల్‌రెడ్డి, చింత కింది ఉపేందర్, ఎండీ ఇమామ్, నాయిని మల్లారెడ్డి, ఏలూరు కృష్ణమూర్తి, బొందుగుల విజయ్, పోశాల వెంకన్న పాల్గొన్నారు. అలాగే, రఘునాథపల్లి మండలం నుంచి మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ కుమార్‌గౌడ్, కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ శ్రేణులు ధర్నాకు తరలివెళ్లారు. మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యాకస్వామి, మండల యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీశ్, నాయకులు పరశురాం, సాంబ, బాలరాజు, బాబు పాల్గొన్నారు. దేవరుప్పుల మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీగా రైతులు, బీఆర్‌ఎస్ శ్రేణులు తొర్రూరుకు తరలినట్లు మండల నాయకుడు పల్లా సుందరరాం రెడ్డి తెలిపారు. కోలుకొండలో ఆయన మాట్లాడుతూ ధర్నాకు మండలం నుంచి 600 మంది రైతులు, బీఆర్‌ఎస్ నాయకులు తరలివెళ్లినట్లు పేర్కొన్నారు. నాయకులు చింత రవి, బస్వ మల్లేశ్, ఏల సుందర్, జోగు సోమనర్సయ్య, పాము మోహన్, ఇంద్రస్వామి, యాకస్వామి, ఖాసీం, గడ్డం రాజు, కుతాటి నర్సింహులు, ఎల్లేశ్, నలుగూరి పరశురాం పాల్గొన్నారు. అలాగే, కొడకండ్ల మండలం నుంచి బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

రఘునాథపల్లి : తొర్రూరు ధర్నాకు తరలివెళ్తున్న రఘునాథపల్లి మండల బీఆర్‌ఎస్ నేతలు

దేవరుప్పుల : తొర్రూరు ధర్నాకు బయలు దేరిన కోలుకొండ బీఆర్‌ఎస్ శ్రేణులు

కొడకండ్ల : రైతు ధర్నాకు బయలు దేరుతున్న బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న పాగాల సంజనారెడ్డి

సంపత్‌రెడ్డి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్

చిల్పూరు, అక్టోబర్ 4 : జడ్పీ మాజీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి జ్ఞాపకార్థం మండలంలోని రాజవరం గ్రామంలో నిర్వహిస్తున్న ఆర్‌పీఎల్ సీజన్–2 క్రికెట్ టోర్నమెంట్‌ను సంపత్‌రెడ్డి కూతురు సంజనరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజవరంలో క్రికెట్ క్రీడాకారులకు బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో జడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి క్రీడా కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆయన జ్ఞాపకార్థం క్రికెట్ నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ ఐక్యవేదికల సంఘం రాష్ట్ర నాయకుడు ఇల్లందుల సుదర్శన్, బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జి జనగామ యాదగిరి, పాగాల వెంకటరెడ్డి, తాళ్లపల్లి జగన్నాథం, పాతం రాజు, బత్తుల సూర్యనారాయణ, బీఆర్‌ఎస్ మండల నాయకుడు రంగు రవి, గ్రామ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా, యూత్ నాయకుడు రాజేశ్, శ్రీను, మైపాల్, విష్ణు పాల్గొన్నారు.

జిల్లాలో ఇద్దరు జడ్జిలకు ఉద్యోగోన్నతి

జనగామ చౌరస్తా, అక్టోబర్ 4 : జిల్లాలో ఇద్దరు జడ్జిలకు ఉద్యోగోన్నతి కల్పిస్తూ శుక్రవారం హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. జనగామ ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఈ సుచరితకు సీనియర్ సివిల్ జడ్జిగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఇక్కడే పోస్టింగ్ ఇచ్చారు. అలాగే, అసిస్టెంట్ సెషన్స్ జడ్జిగా విధులు నిర్వర్తిస్తున్న సీనియర్ సివిల్ జడ్జీ సీ విక్రమ్‌కు న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శిగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ జనగామలోనే పోస్టింగ్ ఇచ్చారు.

సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు నేడు చివరి గడువు

జనగామ చౌరస్తా, అక్టోబర్ 4 : టీజీడీఎస్సీ–2024లో ఎంపికైన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు శనివారం చివరి గడువు అని డీఈవో కే రాము అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్, భాషోపాధ్యాయ, సెకండరీ గ్రేడ్ టీచర్ అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ నిబంధనల ప్రకారం 1:3 నిష్పత్తిలో అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ సజావుగా జరుగుతోందన్నారు. జిల్లావ్యాప్తంగా 514 మంది అభ్యర్థులకుగాను ఇప్పటి వరకు 484 మంది వెరిఫికేషన్‌కు హాజరైనట్లు తెలిపారు. మిగిలిన 30 మంది అభ్యర్థులు చెక్ లిస్ట్, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు రెండు సెట్ల జిరాక్స్‌లపై గెజిటెడ్ అధికారి సంతకం, రెండు కలర్ పాస్ పోర్టు సైజ్ ఫొటోలతో హాజరుకావాలని సూచించారు.

ఏఎన్‌ఎం పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, అక్టోబర్ 4 : జిల్లాలోని టైప్–4 కేజీబీవీ బచ్చన్నపేట, స్టేషన్ ఘన్‌పూర్‌లో ఖాళీగా ఉన్న రెండు ఏఎన్‌ఎం పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో రాము ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7 నుంచి 15 వరకు విద్యాశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు. ఇంటర్ పూర్తి చేసి ఏఎన్‌ఎం శిక్షణ సర్టిఫికెట్, జీఎన్‌ఎం సర్టిఫికెట్ లేదా బీఎస్సీ నర్సింగ్ సర్టిఫికెట్ అర్హతలు కలిగిన అభ్యర్థులు మాత్రమే అర్హులని వివరించారు.

మండలంలో 16 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

దేవరుప్పుల, అక్టోబర్ 4 : మండలంలో వానకాలం ధాన్యం కొనుగోలు కోసం దసరా అనంతరం 16 కేంద్రాలను ప్రారంభించనున్నారు. ఇందులో ఐకేపీ ఆధ్వర్యంలో 8 కేంద్రాలు ఉండగా, పీఏసీఎస్ ఆధ్వర్యంలో మరో 8 కేంద్రాలు ఉన్నాయి. ఐకేపీ ఆధ్వర్యంలో దేవరుప్పుల కొత్తవాడ, ధర్మాపురం, సీతారాంపురం, మన్‌పహాడ్, రామరాజుపల్లి, నీర్మాల, రంభోజీగూడెం, దేవునిగుట్టతండాలో ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీఎం వెంకట్‌రెడ్డి తెలిపారు. అలాగే, పీఏసీఎస్ ఆధ్వర్యంలో దేవరుప్పుల, సింగరాజుపల్లి, పెదమడూరు, చినమడూరు, చౌడూరు, పెదతండా, మాధాపురం, కడవెండిలో ఏర్పాటు చేస్తున్నట్లు సొసైటీ సీఈవో కృష్ణమూర్తి పేర్కొన్నారు. కాగా, అప్పిరెడ్డిపల్లి సెంటర్ ఇన్నాళ్లు పీఏసీఎస్ నిర్వహణలో ఉండగా, ఐకేపీకి మార్చాలని అధికారులకు గ్రామస్తులు విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది.

దళారులను ఆశ్రయించవద్దు

లింగాలఘనపురం; అక్టోబర్ 4 : రెవెన్యూ సంబంధిత పనుల కోసం దళారులను ఆశ్రయించ వద్దని తహసీల్దార్ పీ రవీందర్ అన్నారు. శుక్రవారం బాధ్యతలు చేపట్టిన ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడారు. తాను జనగామ తహసీల్దార్‌గా సుదీర్ఘకాలం పని చేశానని, కలెక్టరేట్‌లో ఏవోగా పని చేస్తున్న తనకు ఈ ప్రాంతంపై పూర్తి అవగాహన ఉందన్నారు. ప్రజలు దళారులను ఆశ్రయించకుండా నేరుగా తననే కలవచ్చని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న రవీందర్

జీడి కనకయ్యకు డాక్టరేట్

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 4 : డివిజన్ కేంద్రానికి చెందిన జీడి కనకయ్యకు కాకతీయ యునివర్సిటీ ప్రభుత్వ పరిపాలనా శాస్త్రంలో డాక్టరేట్‌ను ప్రకటించింది. ఈ మేరకు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఎస్ నర్సింహాచారి ప్రకటించారు. ఉమెన్ ఎగ్జిక్యూటివ్ ఇన్ పంచాయతీ రాజ్–పర్సెప్షన్ అండ్ పర్ఫామెన్స్ ఇన్ వరంగల్ డిస్ట్రిక్ట్ ఏ స్టడీ అనే అంశంపై డాక్టర్ టీవీ సుజాతాకుమారి పర్యవేక్షణలో ఆయన తన పరిశోధన పూర్తి చేశారు. కనకయ్య ప్రస్తుతం గోదావరిఖని లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సివిక్స్ అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన జీడి కొమురయ్య, పోచమ్మల కుమారుడు కనకయ్య డాక్టరేట్ సాధించడంతో గ్రామస్తులు ఆయనను అభినందించారు.

ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నేత కోడూరి శివకుమార్‌గౌడ్

పేదింటి పెళ్లికి 'కోడూరి' చేయూత

బచ్చన్నపేట, అక్టోబర్ 4 : మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన జహారాబేగం, అబ్దుల్లా కుమార్తె జాస్మిన్ వివాహం శుక్రవారం మండల కేంద్రంలోని లిమ్రా గార్డెన్స్‌లో జరిగింది. వివాహానికి బీఆర్‌ఎస్ నేత, సామాజిక సేవా కార్యకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ హాజరై వధువును ఆశీర్వదించారు. అనంతర పెళ్లి కానుకగా రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో పానుగంటి శ్రీనివాస్, సత్యనారాయణ, నాగభూషణం, ఎల్లగౌడ్, మోహన్, ఖుద్దూస్ పాల్గొన్నారు.